www.netifocusnews.com
నేటి ఫోకస్ న్యూస్
అను నిత్యం...ప్రజా పక్షం...
తెలుగు డిజిటల్ దినపత్రిక
తెలంగాణ జిల్లాలు
సోమవారం 15, జూలై 2024
పేజీలు: 04



మహాత్మ జ్యోతిభా పూలే, సావిత్రిబాయి పూలే విగ్రహాల ఆవిష్కరణ

వివరాలు 04లో..



ఉప ముఖ్యమంత్రి స్వగృహంలో బోనాల మహోత్సవం

వివరాలు 04లో..

ఎంపీ పోరిక బలరాం నాయక్‌కు ఘన సన్మానం

వివరాలు 06లో..





# మహిమ గళ్ల మైసమ్మ తల్లి..

- ఆదివారం వస్తే అందరి చూపు నాయినిపల్లి మైసమ్మ వైపే..
- అమ్మవారికి కల్లుపాకతో భక్తుల మొక్కులు చెల్లింపు..
- స్వామివారికి పండ్లు, పూలు, నైవేద్యం.. జాతరలో ముక్క.. మందు జోర్దార్..
- ఆదాయం లక్షలు.. అభివృద్ధిలో శూన్యం



ఉమ్మడి మహబూబ్నగర్ ప్రతినిధి, (నేటి ఫోకస్‌న్యూస్)-చారకొండ వెంకటేష్, జూలై 14:

ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా నుండి నాయినిపల్లి మహిమగల మైసమ్మ తల్లి దగ్గరికి భక్తులు ప్రతి ఆది వారం వేలాదిగా భక్తులు తరలివచ్చి మొక్కులను తీర్చుకొని వెళ్తుంటారు. అనుకున్న కోరికలు వెంటనే నెర వేరుతాయని నమ్మకంతో భక్తులు అమ్మవారి చెంతకు చేరుకొని కళ్ళు పాకతో ఆలయం చుట్టూ కళ్ళు ధార పోస్తు మొక్కులు చెల్లించుకుం టరు. మరికొందరు మిగతా 2లో..

# మహిమ గల్ల మైసమ్మ తల్లి





(మొదటిపేజీ తరువాయి..)

కోళ్లు, ఇంకొందరు యటలను తీసుకొచ్చి ఆలయం ముందు మొక్కులు చెల్లించుకుని కందురా చేస్తారు. ప్రతి ఆదివారం ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు జోరుగా జాతర కొనసాగుతుంది. ఈ జాతరకు ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాల నుండి భక్తులు వేలాదిగా తరలివచ్చి తమ తమ కోరికలను అమ్మవారి ముందు మొక్కులను చెల్లించుకుంటరు. ఆదివారం వస్తే చాలు నాయినిపల్లి మైసమ్మ ఆలయం పరిసర ప్రాంతం అంతా వేలాదిగా భక్తులతో కిటకిటలాడుతుంది. జాతరలో ఎటు రెండు మూడు కిలోమీటర్ల దూరం వరకు వేలాదిగా భక్తులు కనబడుతుంటారు. వందలాదిగా మటన్, చికెన్ షాపులు దర్శనమిస్తాయి. ప్రతి ఆదివారం జరిగే మైసమ్మ తల్లి ఉత్సవాల సందర్భంగా ఆర్టీసీ ప్రత్యేక బస్సులు నడపడం జరుగుతుంది. ఇక్కడికి వచ్చే భక్తులు ప్రతి ఒక్కరు కోళ్లు, యాటలు తీసుకుని వచ్చి అమ్మవారి ముందు బలిస్తారు.

**జాతరలో మందు, ముక్క జోర్దార్..**

నాయన పల్లి మైసమ్మ జాతర అంటేనే మందు, ముక్క ఉండవలసిందే... అక్కడికి పోయే ప్రతి ఒక్కరు అమ్మవారు ముందు మేకలు, కోళ్లను భలించిన తర్వాత అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసిన అనంతరం చుట్ట, బంధువులతో మందు, ముక్కతో ప్రతి ఒక్కరు జోషులో ఉంటారు. జాతరలో మధ్యాహ్నం నుండే ప్రతి ఒక్కరు మందు సేవిస్తూ, ముక్క తింటూ.. మహిమగల మైసమ్మను తలుచుకుంటూ.. జాతరలో ఊగుతూ.. సోలుతూ.. ఆనంద డోలికలలో మునిగి తేలుతారు. ఇలా అమ్మవారి ని దర్శించుకున్న అనంతరం భక్తులు కోరుకున్న కోరికలను నెరవేరుస్తుండడంతో మళ్లీ మళ్లీ భక్తులు నాయినిపల్లి మైసమ్మ దగ్గరికి రావడానికి భక్తులు మక్కువ చూపిస్తుంటారు.

**లక్షల్లో ఆదాయం.. అభివృద్ధిలో శూన్యం..**

ప్రతి ఆదివారం నాయినిపల్లి మైసమ్మ అమ్మవారి దగ్గరికి వేల సంఖ్యలో వచ్చి భక్తులు కోరిన కోరికలు నెరవేరడంతో అమ్మవారి హుండీలు కానుకల రూపంలో వేయడం జరుగుతుంది. అదేవిధంగా వందలాది షాపులు ప్రతి ఆదివారం వెలవడంతో ఒక్కొక్క షాపు దగ్గర రుసుం రూపంలో లక్షల్లో ఆలయానికి ఆదాయం రావడం జరుగుతుంది. అయినప్పటికీ అభివృద్ధికి ఆమడ దూరంలో సంబంధిత ఈవో, చైర్మన్ ఉంచడంపై భక్తులు తీవ్ర స్థాయిలో మండిపడుతున్నారు. భక్తులకు సౌకర్యాలు కల్పించడంలో పూర్తిగా ఆలయ నిర్వాహకులు విఫలం అవుతున్నారని క్షేత్రస్థాయిలో భక్తులు ఆరోపిస్తున్నారు. ఈ ఆలయం పై సంబంధిత ఉన్నతాధికారులు ప్రత్యేక దృష్టి పెట్టి భక్తుల కు సౌకర్యాలు కల్పించే విధంగా చూడాలని చుట్టుపక్కల గ్రామ ప్రజలు, భక్తులు కోరుకుంటున్నారు. వర్షం వస్తే కనీసం దాచుకోవడానికి కూడా ఆలయ నిర్వాహకులు ఎలాంటి షెడ్డు నిర్మాణ పనులు చేపట్టలేదని భక్తులు ఆరోపిస్తున్నారు. కనీస సౌకర్యాలు చేపట్టినట్లయితే జాతరకు మరింత భక్తులు పెరిగే అవకాశం ఉందని ఆయా మండలాల ప్రజలు అంటున్నారు.





## ఆకలితో ఉన్న పేదల కడుపు నింపడం

# పూర్వజన్మ సుకృతం: మేడల సాయిగౌడ్



**నేటి ఫోకస్ న్యూస్, నాచారం:** మేడల సాయి గౌడ్ తన కుటుంబ సభ్యులతో కలిసి శ్రీశైలంలోని మల్లికార్జున స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు అర్చనలు చేశారు ఈ సందర్భంగా మేడల సాయి గౌడ్ సుమారుగా 200 మంది పేద ప్రజలకు అన్నదానం చేశారు గుడిలో ఉన్న దేవునితో సమానులైన గుడి ముందున్న ప్రజలకు కడుపు నింపడం చాలా ఆనందాన్ని సంతోషాన్ని ఇచ్చిందని సాయి గౌడ్ తెలిపారు అదేవిధంగా ఊరు కానీ ఊరులోని కూడా పేద ప్రజలకు ఆసరాగా నిలువలనే మంచి ఆలోచనతోనే పేద ప్రజలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలోని మేడల జ్యోతి మల్లికార్జున గౌడ్ తదితరులు పాల్గొన్నారు.





## మల్లు రవికి ఎమ్మెల్యే జన్మదిన శుభాకాంక్షలు

**వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:**

నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి 74వ జన్మదిన వేడుకలను హైదరాబాద్ లోని తన నివాసంలో ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపి పుష్పగుచ్చం అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో నాగర్ కర్నూల్ శాసనసభ్యులు డాక్టర్ రాజేష్ రెడ్డి, డిసిసిబి డైరెక్టర్ కేతేపల్లి విష్ణువర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మల్లు రవి జన్మదిన వేడుకల్లో కౌన్సిలర్ బ్రహ్మం చారి

**వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:**



నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి 74వ జన్మదిన వేడుకలను హైదరాబాద్ లోని తన నివాసంలో ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. ఈ వేడుకలకు వనపర్తి పట్టణానికి చెందిన 14వ వార్డు కౌన్సిలర్, మల్లు రవి ప్రియ శిష్యుడు బ్రహ్మం చారి ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపి పుష్పగుచ్చం అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. భగవంతుడి ఆశీస్సులతో నిండు నూరేళ్లు ప్రజలకు సేవలు అందిస్తూ ఆరోగ్యవంతమైన జీవితం గడపాలని ఆకాంక్షించారు.

## తెలంగాణ రాష్ట్ర గ్రంధాలయ పరిషత్ చైర్మన్ ని సన్మానించిన – దుర్గ ప్రసాద్

**నల్గొండ / ఫోకస్ న్యూస్ జులై 14 :**



తెలంగాణ రాష్ట్ర గ్రంధాలయ పరిషత్ చైర్మన్ గా ప్రమాణ స్వీకారం చేసిన రియాజ్, అనంతరం హైదరాబాద్ లోని సెంట్రల్ లైబ్రరీ లో మర్యాద పూర్వకంగా కలసి ఏ.పి.జె అబ్దుల్ కలాం జీవిత చరిత్ర పుస్తకం అందచేసి, శాలువా తోసన్మానించి నల్లగొండ నాగార్జున డిగ్రీ కళాశాల లైబ్రరీయన్ ఆనందం దుర్గా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులకు శంకుస్థాపన

### స్థానిక నేతలతో కలిసి పనులను ప్రారంభించిన బోర్డు నామినేటెడ్ సభ్యుడు రామకృష్ణ



**ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్ జూలై 14:**

కంటోన్మెంట్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ నేతల పర్యటనలు తప్ప నిధులు ఒక పైసా మంజూరు చేయించిన దాఖలాలు లేవని, బోర్డు నామినేటెడ్ సభ్యుడు రామకృష్ణ విమర్శించారు. ఆదివారం ఒకటో వార్డులోని చిన్న తోకట బస్తీలో 27 లక్షలు, మూడో వార్డులోని 20 లక్షలతో సిసి రోడ్డు పనులు, ఐదో వార్డు వాసవి నగర్ లో ఐదు లక్షల రూపాయలతో ఏర్పాటు చేయనున్న భూగర్భ డ్రైనేజీ పనులను ఆదివారం ఆయన ప్రారంభించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 7 నెలలు గడుస్తున్న ఇప్పటికి కంటోన్మెంట్ ప్రజలకు సరిపడా నీటి సరఫరా అందించలేకపోతున్నారని ఆరోపించారు. ఆయా వార్డులలో బస్తీ లలో కేవలం పర్యటనలకే పరిమితం అవుతున్నారని, రాష్ట్ర ప్రభుత్వం నుంచి నిధులను రాబట్టడంలో ఘోరంగా విఫలమవు తున్నారని అన్నారు. కంటోన్మెంట్ లో జరుగుతున్న అభివృద్ధి పనులు కేంద్ర ప్రభుత్వ నిధులతోనే కొనసాగుతున్నాయని ఇందులో రాష్ట్ర ప్రభుత్వ పాత్ర శూన్యమన్నారు. కార్యక్రమంలో పార్టీ నేతలు వంశ తిలక్, బి.ఎన్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ మల్లు రవి జన్మదినం సందర్భంగా ఆశ్రమంలో పండ్లు పంపిణీ





**ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ప్రతినిధి (నేటి పోకస్ న్యూస్) చారకొండ వెంకటేష్, జూలై 14:**

నాగర్ కర్నూల్ పార్లమెంట్ ఎంపీ డాక్టర్ మల్లు రవి జన్మదిన వేడుకల సందర్భంగా అచ్చంపేట పట్టణంలోని లేనిటి ఫౌండేషన్ వృద్ధాశ్రమంలో మాలల చైతన్య సమితి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు మూల కేశవ్ లు వృద్ధులకు పండ్లు పంపిణీ చేయడం జరిగింది. ఆదివారం అచ్చంపేట మండల పరిధిలోని బోల్గేట్పల్లి గేటు దగ్గర లేనిటి ఫౌండేషన్ లో వృద్ధులకు ఎంపీ మల్లు రవి జన్మదిన సందర్భంగా పండ్లు పంపించడం జరిగింది. ఇలాంటి జన్మదిన వేడుకలను మరెన్నో జరుపుకోవాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షించారు. అన్ని వర్గాల ప్రజల శ్రేయస్సుకోసం నిరంతరం తపన పడే ఎంపీ మల్లురవి జన్మదిన వేడుకలను కండ్లు పండుగ నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు గోవు విష్ణు, వేద వ్యాస్, సురేష్, గణేష్, రవికుమార్, వెంకటేష్, నరేందర్, రాజు, యాదయ్య, బాలచందర్లతోపాటు తదితరులు పాల్గొన్నారు.



## విద్యుత్ ఘాతంతో 2 గేదెలు మృతి

**ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ప్రతినిధి (నేటి ఫోకస్ న్యూస్) చారకొండ వెంకటేష్, జూలై 14:**

అచ్చంపేట మండలం పలకపల్లి గ్రామంలో ఆదివారం ఉదయం భద్రత లేని ట్రాన్స్ఫార్మర్ కు గేదేలు తగిలి ప్రమాదవశాత్తు విద్యుత్ ఘాతంతో అడపాల సుధాకర్ రెడ్డికి చెందిన రెండు గేదెలు మృతి చెందాయి. విద్యుత్ ఘాతంలో మృతి చెందిన ఒక్కొక్క గేదె విలువ దాదాపు రూ. 80 వేల ఉంటుందని, రెండు గేదెల కలిపి లక్ష రూ.1 లక్ష 60 వేల నష్టం జరిగినట్లు రైతు సుధాకర్ రెడ్డి రోధిస్తూ వాపోయాడు. ప్రభుత్వం ప్రకృతి వైపరీత్యం కింద తమకు సహకారం అందించాలని బాధితుడు ప్రభుత్వాన్ని కోరారు. జరిగిన ప్రమాదాన్ని గురించి ట్రాన్స్కో అధికారులకు తెలియజేస్తానని ఆయన చెప్పారు.

## సామూహిక ఇష్ట లింగార్చన మహోత్సవం



**నేటి ఫొటోస్ ప్రతినిధి( స్టేట్ కోఆర్డినేటర్) జులై : 14**

శివ పంచాక్షరి జప యజ్ఞం సామూహిక ఇష్ట లింగార్చన మహోత్సవంలో భాగంగా ఉదయము సామూహిక ఇష్ట లింగార్చన మరియు రోజు సాయంకాలం ప్రముఖమైన వక్తులచే ప్రవచనము మరియు శివా చార్యుల ధర్మ సందేశం అందించడంలో భాగంగా ప్రముఖ ఆధ్యాత్మిక వక్త శ్రీమతి సత్యవాణి గారు వీరశైవ సమాజం, చౌకి మఠం సదాశివపేట ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న కార్యక్రమంలో ప్రముఖ వక్తగా పాల్గొన్నారు. శివ పంచాక్షరి మంత్రం ఎంతో శ్రేష్టమైనదని సామూహికంగా ఉచ్చరించడం గొప్ప ఫలితాన్ని ఇస్తుందని అన్నారు, సృష్టిలో మహిళా మూర్తులకు ప్రత్యేకమైనటువంటి స్థానం ఉందని, భారతీయ సనాతన ధర్మంలో మహిళకు అత్యున్నతమైనటువంటి స్థానం కల్పించిందని ప్రవచనంలో తెలియజేశారు.

శ్రీ మద్ కాశీ జ్ఞాన సింహాసనాదీశ్వర జగద్గురువులు 1008 డాక్టర్ చంద్రశేఖరశివాచార్య మహా స్వామి వారు శ్రీమతి సత్యవాణి గారి ప్రవచనం గురించి మాట్లాడుతూ సమాజంలో వారందరినీ భక్తి మార్గంలో నడిపించేందుకు భక్తిపరమైనటువంటి ప్రవచనాలు అందిస్తున్న శ్రీమతి సత్యవాణి గారికి మంగళ ఆశీస్సులు అందజేశారు. ష.బ్ర1008 శ్రీ శివయోగి శివాచార్య మహా స్వామి ఈ కార్యక్రమంలో పాల్గొని ఈ సృష్టిలో శివ పంచాక్షరి మంత్రాన్ని మించిన మరో మంత్రము లేదని , అలాంటి శివ పంచాక్షరి మంత్ర జప యజ్ఞం నిర్వహించడం ఎంతో గొప్ప విషయమని వారు ధర్మ సందేశాన్ని అందజేశారు. వీరశైవ సమాజం,చౌకి మఠం మహిళా సభ్యులు విచ్చేసినటువంటి వక్త మరియు శివాచార్యులను పూలమాల శాలువతో సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న టువంటి భక్తాదులందరికి కూడా అన్న ప్రసాదం ఏర్పాటు చేయడం జరిగిందని సమాజ అధ్యక్షులు చీల మల్లన్న, ప్రధాన కార్యదర్శి పిల్లోడి విశ్వనాథం అన్నారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు బొడ గామ శ్రీశైలం, కోశాధికారి పులుమామిడి వీరేశం, ఉపాధ్యక్షులు గంతల బస్వరాజ్ కార్యవర్గ సభ్యులు, పురోహితులు పాల్గొన్నారు.

# ఉప ముఖ్యమంత్రి స్వగృహంలో బోనాలు మహోత్సవం

మిర్యాలగూడ / నేటి ఫోకస్ న్యూస్ జూలై 14 :

తెలంగాణ ఉప ముఖ్యమంత్రి గౌ,, శ్రీ మల్లు భట్టి విక్రమార్క స్వగృహంలో బోనాల మహోత్సవంలో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి గౌ,, శ్రీ రేవంత్ రెడ్డి ప్రజా బంధువు గౌ,, శ్రీ కుందూరు జానారెడ్డి మరియు మంత్రులు, ఎమ్మెల్యేలతో పాటు మిర్యాలగూడ శాసనసభ్యులు గౌ,, శ్రీ బత్తుల లక్ష్మారెడ్డి పాల్గొనడం జరిగింది.





డీఎస్పీ జిల్లా మొదటి మహాసభను

# విజయవంతం చేయండి

## ధర్మ సమాజ్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు ర్యాగట్ల చందు

నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి( స్టేట్ కోఆర్డినేటర్) జూలై :14

28వ తేదీన జరిగే ధర్మ సమాజ్ పార్టీ సిద్దిపేట జిల్లా మొదటి (ప్లీనరీ) మహాసభను విజయవంతం చేయాలని జిల్లా ఉపాధ్యక్షులు ర్యాగట్ల చందు కోరారు.ఆదివారం మహాసభ కరపత్రాన్ని మిరుదొడ్డి మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం వద్ద ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ గడ్డమీద ఉన్న 93% బీసీ ఎస్సీ ఎస్టీ అగ్రకుల పేదల తరఫున ధర్మ సమాజ్ పార్టీ రాజకీయ యుద్ధం చేస్తుందన్నారు.తెలంగాణ గడ్డమీద మూడు అగ్రకుల పార్టీలైన కాంగ్రెస్,బిఆర్ఎస్,బిజెపి పార్టీలు ఆయా పార్టీలో ఉన్న బీసీ ఎస్టీలను జెడ్పిటిసి,ఎంపిటిసి,సర్పంచ్ స్థానాలకే పరిమితం చేస్తూ ఎమ్మెల్యే,ఎంపీ మెజార్టీ స్థానాలలో అగ్రకులాలకు పూర్తి చేసి విజయం సాధిస్తూ ముఖ్యమంత్రి రాష్ట్ర పాలన మొత్తం వారు చెప్పు చేతుల్లో పెట్టుకుంటున్నారని అన్నారు. పేదలందరినీ ఏకం చేయడానికి ధర్మ సమాజ్ పార్టీ కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి లక్ష్మణ్,మండల అధ్యక్షులు దీపక్ రాజ్,మండల నాయకులు కుమార్ తదితరులు పాల్గొన్నారు

# అన్నా ఆపద అంటే అండగా నిలుస్తున్న సమ్మి గౌడ్ ఫౌండేషన్

**పేదల కుటుంబాలకు పెద్దన్నగా చెలివేరు సమ్మన్న**

**సునీత కుటుంబాన్ని పరామర్శించి 5000/-(50 కేజీల బియ్యం )ఆర్థిక సాయం అందజేసిన సమ్మయ్య గౌడ్**

**పదవులు లేకున్నా పేదల పట్ల ప్రేమ కలిగిన వ్యక్తి చిలువేరు సమ్మయ్య గౌడ్**

**కాంగ్రెస్ సీనియర్ నాయకులు అయూబ్ ఖాన్**

మహబూబాద్ (నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి సైదులు ) జులై 14







కేసముద్రం మండలం కేసముద్రం పట్టణంలోని జమాలా పురం లో ఆదివారం పోరండ్ల సునీత ఇటీవల అనారోగ్యంతో మరణించగా వారి దశదినకర్మకు హాజరై వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అదేవిధంగా సమ్మి గౌడ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సునీత భర్త వీరయ్యను, కుమార్తె రాజలక్ష్మి కుమారులు రాజు, రాజా వర్ధన్ లను లను పరామర్శించి సునీత ఆత్మకు శాంతి చేకూరాలని శ్రద్ధాంజలి ఘటించి వారి కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటానని భరోసా కల్పించి సమ్మి గౌడ్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు చిలువేరు సమ్మయ్య గౌడ్ 50 కేజీల బియ్యం,2,000 రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ సీనియర్ నాయకులు గ్రంథాలయ కమిటీ మాజీ చైర్మన్ అయూబ్ ఖాన్ మాట్లాడుతూ మన కేసముద్రం మండల కేంద్రంలోని ఏ కుటుంబాలైె నా సరే ఆపదలో ఉన్నారని తెలియచేస్తే చాలు వెంటనే అక్కడికి చేరుకొని ఆ కుటుంబాలకు వారి సహాయ సహకారాలు అందజేయడం వారి గొప్ప మనసుకు నిదర్శనం అన్నారు. ఇలా ఏ పదవులు లేకపోయినా పేద కుటుంబాలకు, అనాధలకు ఆపదలో ఉన్న వారికి వృద్ధులకు ఆపద ఉందని వారి ఇంటి కడుపు తొక్కితే చాలు వెనక ముందు ఆలోచించకుండా సహాయం చేసే ఉన్నతమైన వ్యక్తి అని ఎన్నో విధాలుగా సహాయ సహకారాలు అందిస్తున్నందుకు వారికి, వారి ఫౌండేషన్ కు అభినందనలు తెలియజేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు,గండి వీరేందర్, కొండేటి కళాధర్,మాజీ వార్డు సభ్యులు బానోత్ బాలు నాయక్, జల్లంపల్లి సుధాకర్, మిట్ట గడుపుల జలంధర్, జల్లంపల్లి శ్రీకాంత్,మచ్చ వెంకటేష్,ఈదుల బిక్షపతి, మోరపాక సామేల్,ఈదుల ప్రభాకర్,కమలమ్మ,ఆశా కార్యకర్త బరిగల మణి, ప్రియాంక,అమ్మి,సుశీల, శైలజ,క్రీస్తు మని, సోమమ్మ, బచ్చల వెంకటయ్య, వెంకటమ్మ,మచ్చ శోభ తదితరులు పాల్గొన్నారు.

# మహాత్మ జ్యోతిభా పూలే, సావిత్రిబాయి పూలే విగ్రహ ఆవిష్కరణ

నల్లగొండ / నేటి ఫోకస్ న్యూస్ జూలై 14 :



నల్లగొండ పట్టణంలోని మహాత్మ జ్యోతిభాపూలే, సావిత్రిబాయి పూలే విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రివర్యులు గౌ శ్రీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి, బీ.సీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు గౌ శ్రీ పొన్నం ప్రభాకర్, బీ.సీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు గౌ.శ్రీ.జాజుల శీనన్న తో కలిసి పుణ్య దంపతులకు పూలమాలలతో ఘనంగా నివాళులర్పించి ఆవిష్కరణ మహోత్సవ సభలో పాల్గొనడం జరిగింది.

# ఉచిత డెంటల్ శిబిరాన్ని ప్రారంభించిన కంటోన్మెంట్ శాసనసభ్యులు శ్రీ గణేష్

ఫోకస్ న్యూస్ సికింద్రాబాద్ కంటోన్మెంట్ జూలై 14:



కంటోన్మెంట్ నియోజకవర్గం పరిధిలోని కారా%నా దర్గా లాల సహా గ్రౌండ్ జామ మసీద్ లో డాక్టర్ గొల్లపూడి అమర్ ప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత బ్రేస్ డెంటల్ శిబిరాన్నికి ముఖ్యఅతిథిగా కంటోన్మెంట్ శాసనసభ్యులు శ్రీ గణేష్ హాజరై ప్రారంభించారు. ఉచిత సేవ చేయడం చాలా గొప్ప విషయం అని డాక్టర్ అమర్ ప్రసాద్ ను అభినందించారు. రానున్న రోజుల్లో ఇంకా మరిన్ని ఇలాంటి శిబిరాలు ఏర్పాటుచేసి పేద ప్రజలకు సేవలందించాలని ఎమ్మెల్యే శ్రీ గణేష్ పేర్కొన్నారు. ఈ ఉచిత డెంటల్ శిబిరంలో ఇక్కడున్న ప్రజలు వైద్యాన్ని వినియోగించుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. అనంతరం జామ మసీదులో అల్లాను దర్శించుకుని కంటోన్మెంట్ నియోజకవర్గ ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని ఎమ్మెల్యే శ్రీ గణేష్ వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో జామా మసీద్ కారా%నా ప్రెసిడెంట్ మీర్జా గౌస్, హైమద్, రషీద్ ఖాన్, సయ్యద్ ఇఫ్తాకారుద్దీన్, మహమ్మద్ ఆరోన్, మహమ్మద్ జావిద్, మొహమ్మద్ అజార్, మహమ్మద్ నవాబ్, ఆరిఫ్ కాద్రి, మహమ్మద్ కరీం, సయ్యద్ మజార్, మహమ్మద్ రహీం, మరియు తదితరులు పాల్గొన్నారు



# ఘనంగా మల్లు రవి జన్మదిన వేడుకలు

- వృద్ధాశ్రమంలో పండ్లు పంపిణీ చేసిన మార్కెట్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్

**వనపర్తి ప్రతినిధి, నేటి ఫోకస్ న్యూస్:**

నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి 74వ జన్మదిన వేడుకలను ఆదివారం వనపర్తి జిల్లా కేంద్రంలో ఘనంగా జరిపారు. మార్కెట్ చైర్మన్ బండారు శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో వృద్ధాశ్రమంలో నిర్వహించిన జన్మదిన వేడుకలకు పీసీసీ డెలిగేట్ తైలం శంకర్ ప్రసాద్, నియోజకవర్గ సమన్వయకర్త లక్కా కుల సతీష్ కుమార్ లు హాజరై కేక్ కోసి వృద్ధుల కు పంచిపెట్టారు. అనంతరం వారు మాట్లాడుతూ మల్లు రవి బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతిగా కాంగ్రెస్ పార్టీలో అంచలంచెలుగా ఎదుగుతూ మరింత ఉన్నత శిఖరాలు చేరుకోవాలని ఆకాంక్షించారు. ఆ తర్వాత వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో చంద్ర పాల్ రెడ్డి, రామ్ రెడ్డి, నందిమల్ల భువనేశ్వరి, ఎం. రంజిత్ కుమార్, ఎస్కే.షఫీ, డాక్టర్ లతీఫ్, తైలం హరీష్, నాగవరం ఉమేష్ పాల్గొన్నారు.










# ప్రతి ఒక్కరు ఒక మొక్క నాటాలి

- బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్

**ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్ జూలై 14:**

ది హ్యూమన్ ఫౌండేషన్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఈ రోజు బోయినపల్లి ప్లే గ్రౌండ్ లో మొక్కలు నాటే కార్యక్రమం జరిగింది. కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్ ముఖ్య అతిథిగా హాజరై ఫౌండేషన్ వ్యవస్థాపకులు ప్రకాష్ భాటియా, స్థానికులతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా జంపన ప్రతాప్ మాట్లాడుతూ... కాంక్రీట్ జంగల్ గా మారుతూ పచ్చదనం కనుమరుగవుతోందని దీంతో భావితరాలకు ఆక్సిజన్ అందని పరిస్థితి ఉంటుందని ఆలాంటి పరిస్థితి రాకుండా ప్రతిఒక్కరు ఒక్కో మొక్కను నాటాలని పిలుపునిచ్చారు. హ్యూమన్ ఫౌండేషన్ గత ఐదేళ్ల నుండి సమాజహితం కోసం. పేద విద్యార్థులకు అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్నారని అభినందించారు. ఈ కార్యక్రమంలో పవన్ మెహతా, కంటోన్మెంట్ స్పోర్ట్స్ పర్సన్స్ ప్రభుకుమార్ గౌడ్, సాయిబాబా యాదవ్ మోహన్ కుమార్, టీంకు గౌడ్, విట్టల్ యాదవ్, జ్ఞాన్ ప్రకాష్, మునిరాజ్, ముకేశ్, మధుకర్, తదితరులు పాల్గొన్నారు.

# ఆషాడ బోనాలు సంతృప్తినిచ్చాయి





- ప్రజా భవన్‌లో నిర్వహించిన బోనాల వేడుకల్లో ఎమ్మెల్యే మేఘారెడ్డి

**వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:**

హైదరాబాద్ మహానగరంలోని ప్రజాభవన్‌లో నిర్వహించిన ఆషాడ బోనాలు తన ఆత్మకు సంతృప్తినిచ్చాయని ఎమ్మెల్యే మేఘారెడ్డి అన్నారు. ఆదివారం రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించిన బోనాల వేడుకలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మంత్రులు పొన్నం ప్రభాకర్, దుద్దిల్ల శ్రీధర్ బాబు, జూపల్లి కృష్ణారావు, కొండా సురేఖ, ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి, భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డిలు ముఖ్య అతిథులుగా హాజరై ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో సంస్కృతి సాంప్రదాయాలకు ప్రజలు పెద్దపీట వేస్తారని, అందుకు అనుగుణంగానే రాష్ట్ర ప్రభుత్వం కూడా మరింత సహకారం అందించి బోనాల వేడుకలను ఘనంగా నిర్వహిస్తోందని చెప్పారు.

# చారిత్రక కట్టడాలున్న నల్లమల్లపై గుప్త నిధుల తవ్వకాలెలా జరిగాయి?

- అటవీ శాఖ అధికారుల పనితీరు ఏ విధంగా ఉందో అర్థమవుతుంది
- వాటర్ బాటిల్‌పై రూ.2000 ఫైన్..
- గుప్త నిధుల తవ్వకాల పై డియఫ్ఓ పూర్తిస్థాయిలో విచారణ చేపట్టాలి
- బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి గంగిశెట్టి నాగరాజు

**ఉమ్మడి మహబూబ్నగర్ ప్రతినిధి, (నేటి ఫోకస్‌న్యూస్)-చారకొండ వెంకటేష్, జూలై 14:**

నల్లమల్లలో చారిత్రాత్మక కట్టడాలు అటవీ ప్రాంతంలో ఉన్నప్పటికీ అటవీలోకి గుప్తనిధుల వేటగాళ్లు ఎలా వచ్చారని, అటవీ శాఖ అధికారులు ఈ విషయంలో పూర్తిగా విఫలం అవుతున్నారని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి గంగిశెట్టి నాగరాజు అన్నారు. గత రెండు రోజుల క్రితం మన్ననూరు గ్రామ సమీపంలో నిరంజన్ షావలి దర్గా దగ్గర తలుపుల కురువ ముఖ ద్వారం కమాన్ కింద కొంతమంది గుర్తు తెలియని వ్యక్తులు గుప్తనిధులతోవ్వకాలు చేపట్టడంతో బిజెపి బృందం ఆదివారం అక్కడికి వెళ్లి పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ..... ఫారెస్ట్ అధికారులు ఒక వాటర్ బాటిల్ అడవిలోకి తీసుకొని వెళితే అందుకు రూ.2000 జరిమానా వేయడం జరిగింది. అటవీశాఖ చెక్పోస్ట్ కు కూత వేటు దూరంలో గుప్త నిధుల తవ్వకాలు చేపడితే అటవీశాఖ అధికారులు సోయమర్చి నిద్ర వ్యవస్థలో ఉన్నారా అని ఆయన ప్రశ్నిచారు. అడవి లోకి వచ్చి గుప్త నిధుల తవ్వకాలు యంత్రాల సహాయంతో తీయడంపై అటవీ శాఖ అధికారులు ఎందుకు గుర్తించలేకపోతున్నారని ఆయన మండిపడుతున్నారు. ఇట్టి విషయంపై తక్షణమే డిఎఫ్ఓ పూర్తిస్థాయిలో విచారణ చేపట్టారా అన్నారు. ఇందంత అటవీశాఖ అధికారుల కను సన్నల్లో తవ్వకాలు జరుగుతున్నాయని ప్రజలు ఆరోపిస్తున్నారని ఆయన తెలిపారు. ఈ ప్రాంత ప్రజలకు ఫారెస్ట్ అధికారులపై నమ్మకం కలిగించే విధంగా దోషులపై కఠినంగా చర్యలు తీసుకొని శిక్షించాలని నాగరాజ్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి అమ్రాబాద్ మండల అధ్యక్షుడు గోలి రాజు, బిజెపి సీనియర్ నాయకులు నోముల శంకర్ గౌడ్, బోడ్డుపల్లి శ్రీనివాస్, పెరుముల ప్రసాద్, పగిడి పాల అనిల్ శాంతి, శ్రీనివాస్ గౌడ్ లు పాల్గొన్నారు.



నేటి ఫోకస్ న్యూస్
సోమవారం 15, జూలై 2024





# ఎంపీ బలరాం నాయక్‌కు ఘన సన్మానం





- పాల్గొన్న ఎమ్మెల్యే మురళి నాయక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జెన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డి
- ముఖ్యఅతిథిగా పాల్గొన్న ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే జాటోత్ రామచంద్రనాయక్

**మహబూబాద్, (నేటి ఫోకస్‌న్యూస్ ప్రతినిధి సైదులు)-జూలై 14:**
ఈరోజు మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని బాలాజీ గార్డెన్స్ లో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జెన్నారెడ్డి భరత్ చంద్ర రెడ్డి మహబూబాబాద్ శాసనసభ్యులు భూక్యా మురళి నాయక్ గారి ఆధ్వర్యంలో మానుకోట ఎంపిగా రెండోసారి అఖండ మెజార్టీతో విజయం సాధించిన శ్రీ పోరిక బలరాం నాయక్ గారిని శాలువాతో,గజమాలతో సత్కరించి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రభుత్వ విప్ డోర్నకల్ శాసనసభ్యులు జాటోత్ రామచంద్ర నాయక్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, అర్బన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,మండల పార్టీ అధ్యక్షులు, ప్రజా



ప్రతినిధులు వివిధ అనుబంధ సంఘాల నాయకులు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని బలరాం నాయక్ గారిని షాలువాలతో గజమాలతో సత్కరించి శుభకాంక్షలు తెలిపారు.

# ప్రజా భవన్ బోనాల వేడుకల్లో ఎమ్మెల్యే శ్రీ గణేష్ ప్రత్యేక పూజలు

## నియోజకవర్గంలో వివిధ ఆలయాలలో ఘట్టాలకు హాజరైన ఎమ్మెల్యే శ్రీ గణేష్

**ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్-జూలై 14:**
కంటోన్మెంట్ నియోజకవర్గ ప్రజలందరినీ అమ్మవారు చల్లగా చూడాలని, కంటోన్మెంట్ శాసనసభ్యులు శ్రీ గణేష్ కోరారు. బోనాల పండుగ సందర్భంగా నియోజకవర్గంలోని వివిధ ఆలయంలో ఘట్టాలకు హాజరై ప్రత్యేక పూజలు చేశారు. బిజీ మెంటల్ బజార్లోని గౌర శంకర్ ఆధ్వర్యంలో నిర్వహించిన బోనాల ఘట్టాలకు ఎమ్మెల్యే శ్రీ గణేష్ హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. మరి అదే విధంగా ప్రగతి భవన్ లోని శ్రీ నల్ల పోచమ్మ దేవాలయం బోనాల ఉత్సవాలకు బట్టి విక్రమార్క ఆహ్వాన మేరకు, శ్రీ గణేష్ హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి మేయర్ విజయలక్ష్మి ఎమ్మెల్యేలు, కార్పొరేషన్ చైర్మన్ లు, కంటోన్మెంట్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గౌరీ శంకర్, బద్రీనాథ్ యాదవ్, బాబురావు, నందికంటి రవి, ముప్పిడి మధుకర్, తేజ్ పాల్, సంతోష్ యాదవ్, ధనలక్ష్మి, సదానంద్, రేపల్లె వెంకటేశ్వర్లు, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.





# పవర్ లిఫ్టింగ్‌లో సుకన్యకు గోల్డ్ మెడల్

- మంత్రి కోమటిరెడ్డి అభినందనలు

**నల్లగొండ/నేటి ఫోకస్ న్యూస్-జులై 14:**



ఆఫ్రిఖన్ పసిఫిక్ పవర్ లిఫ్టింగ్ ఛాంపియన్ షిప్ లో గోల్డ్ మెడల్ సాధించిన తెలంగాణ క్రీడాకారిణి తేజావత్ సుకన్య ఈ రోజు రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖామాత్యులు శ్రీ కోమటి రెడ్డి వెంకట్ రెడ్డిని బంజారా హిల్స్ లోని మంత్రి నివాసం లో కలిసి పోటీలో పాల్గొనేందుకు తనకు సహకరించి నందుకు ధన్యవాదాలు తెలిపింది. ఈ నెల 3వ తేదీ నుంచి 10 తేది వరకు సౌతాఫ్రికాలోని పొచెస్ ట్రూమ్ లో జరిగిన ఆఫ్రికన్ పసిఫిక్ పవర్ లిఫ్టింగ్ ఛాంపియన్ షిప్ పోటీలో 76 కిలోల విభాగంలో భారత్ తరపున ప్రాతినిధ్యం వహించిన తేజావత్ సుకన్య గోల్డ్ మెడల్ సాధించారు. ఈ సందర్భంగా తేజావత్ సుకన్య మాట్లాడుతూ పోటీలో పాల్గొనేందుకు సౌత్ ఆఫ్రికా వెళ్లడానికి కోమటిరెడ్డి ప్రతీక్ ఫౌండేషన్ నుంచి సహాయ సహకారాలు అందించినందుకు కృతజ్ఞతలు తెలిపినట్టు సుకన్య చెప్పారు. తనలాంటి ఎందరో ఔత్సాహిక క్రీడాకారులకు మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సహాయ సహకారాలు అందిస్తున్నారని ఆమె తెలిపారు. ఈ సందర్భంగా తేజావత్ సుకన్యను మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి శాలువాతో సత్కరించి పోటీలు జరిగిన తీరు గురించి అడిగి తెలుసుకున్నారు. మంత్రి దేశం తరపున మరిన్ని పతకాలు సాధించేందుకు అండగా నిలబడతానన్నారు.



# మున్నూరు కాపు మహాసభలో వివాహ పరిచయ వేదికకు విశేష స్పందన

- అధ్యక్షుడు మణికొండ వెంకటేశ్వరరావుకు ఘన సన్మానం

**ఫోకస్ న్యూస్, కాచిగూడ కంటోన్మెంట్-జూలై 14:**
తెలంగాణ రాష్ట్ర మునూరు కాపు మహాసభ కాచిగూడలో వివాహ పరిచయ వేదికకు విశేష స్పందన మున్నూరు కాపు కుల సోదరుల నుండి వచ్చిందాని, అధ్యక్షుడు మణికొండ వెంకటేశ్వరరావు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గత 30 సంవత్సరాల నుండి తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు మహాసభలను, మేడం అంజయ్య హాల్ లో నిర్వహించడం జరుగుతుందాని, ఈ వివాహ పరిచయ వేదికలో 2 వేల మందికి పైగా మున్నారు కాపు కుల సభ్యులు పాల్గొన్నారని తెలిపారు. వచ్చిన మున్నూరు కాపు కుల బంధువులు అందరికీ భోజనం సదుపాయం కలిపించిన మున్నూరు కాపు మహాసభకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన కుల బంధువులు. తమ పిల్లల బయోడేటాతో వివాహ పరిచయ వేదికలో వివాహ సంబంధాలను సమకూర్చుకున్నారు. చిన్న స్థాయి కుటుంబం నుండి విదేశాలలో స్థిరపడ్డ అబ్బాయిలు, అమ్మాయిలు తమ వివాహ సంబంధాలను చూసుకోవడం జరిగిందని తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు మహాసభ అధ్యక్షుడు మణికొండ వెంకటేశ్వరరావు జనరల్ సెక్రెటరీ మంగలరపు లక్ష్మణ్ అన్నారు. కోశాధికారి లింగిశెట్టి హనుమంతరావు, మ్యారేజ్ బ్యూరో చైర్మన్ గోపాల రాధకృష్ణ, కొండూరు వినోద్ కుమార్, మణికొండ రమేష్, జితేందర్, జోన్నాడా శ్రీకాంత్, మున్నూరు చందు పాల్గొన్నారు.